మాజీసర్పంచ్ కుటుంబానికి అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వంగూరు : మిట్టసదగోడులో సురేందర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వంగూరు, నవంబర్ 5 : విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన మాజీసర్పంచ్ సురేందర్ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. మండలంలోని మిట్టసదగోడులో మంగళవారం నిర్వహించిన సురేందర్ దశదినకర్మలో గువ్వల పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉండటంతో పాటు వారి పిల్లల చదువుకు తోడ్పాటునందిస్తానన్నారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధి ఎంతో కృషి చేసిన సురేందర్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కేటీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్‌తో పాటు నాయకులు నర్సింహారెడ్డి, తిరుపతయ్య, లక్ష్మణ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కుటుంబాన్ని ఆదుకుంటా

అచ్చంపేట రూరల్, నవంబర్ 5 : సింగారం-చెన్నారం మాజీ ఎంపీటీసీ వర్ధం నారమ్మ కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకుంటానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం తెల్లవారుజామున నారమ్మ కుమారుడు బీఆర్ఎస్ యువ నాయకుడు ఆంజనేయులు (35) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన విషయం తెలుసుకున్న గువ్వల సింగారం నారమ్మ స్వగ్రామానికి చేరుకొని ఆంజనేయులు పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి కుటంబాన్ని ఓదార్చారు. ఆంజనేయులు చిన్న వయస్సులో అనారోగ్యంతో మృతిచెందడం పార్టీకి తీరని లోటన్నారు. అంతకుముందు మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షుడు పోకలమనోహర్ ఆంజనేయులు పార్థివదేహానికి నివాళి అర్పించారు.

కార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్మన్ ఎడ్లనర్సింహగౌడ్, వంశీనాయక్, చంద్రనాయక్, నీలం చిన్న అంతయ్య, బోడ నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్‌రావు

నాగర్‌కర్నూల్, నవంబర్ 5 : బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వై.లక్ష్మణ్‌రావు అన్నారు. మంగళవారం కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డీసీపీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థతోపాటు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన జరుగుతుందన్నారు. గ్రామాల్లో 18 ఏండ్లలోపు పిల్లలు బడిబయట ఉండకుండా అందరినీ పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరై విద్యనభ్యసించే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో బాలల హక్కుల కోసం అవగాహన సదస్సులు నిర్వహించాలని పిల్లలతో పనులు చేయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇటీవల చాలా మంది పిల్లలు పాఠశాల మానేసి పత్తి చేను పనులకు వెళ్తున్నారని, వారిపై దృష్టిపెట్టి వారిని విముక్తి కల్పించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపర్చాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కోనేరు సంస్థ డైరెక్టర్ సలీం, డీసీపీయూ శ్రీశైలం, జిల్లా లేబర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రసన్న, లక్ష్మయ్య, కోనేరు సంస్థ కోఆర్డినేటర్ ఆంజనేయులు, అదనపు కోఆర్డినేటర్లు శ్రీనివాస్‌యాదవ్, జాకీర్‌హుస్సేన్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ సురేశ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

టెండర్లు గుడిదగ్గరనే నిర్వహించాలి

ఊర్కొండ, నవంబర్ 5 : గతంలో ఎప్పుడులేని ఆచారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెదలైందని మండల బీజేవైఎం సీనియర్ నాయకుడు అరవింద్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పబ్బతీ ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన కొబ్బరికాయలు, లడ్డు, తలనీలాలు, పూజాసామగ్రి మొదలగు టెండర్లు ప్రతిఏటా ఆలయంలోనే నిర్వహించేవారు. జనవరిలో బ్రహ్మోత్సవాలకు టెండర్లు మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్నామని ఈవో పోస్టర్లు అంటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తునారు. ఈ విషయం పై ఈవో సత్యాచంద్రారెడ్డిని వివరణ కోరగా గత సంవత్సరం ఆలయంలో టెండర్లు 5 సార్లు నిర్వహించారు. కాని రూ.75 లక్షల కన్నా ఎక్కువగా రాకపోవడంతో ఈ సారి టెండర్లు మహబూబ్‌నగర్ ఏసీ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు.

స్తంభం ఇలా.. వెళ్లేది ఎలా..?

జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద రోడ్డుకు అడ్డంగా కరెంట్ స్తంభం

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 5 : పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం చౌరస్తాలో కరెంటు స్తంభానికి సపోర్ట్‌గా మరొక స్తంభాన్ని నిలబెట్టడంతో ఎప్పుడు రద్దీగా ఉండే చౌరస్తాలో బస్సులు, ద్విచక్ర వాహనాలు భారీ వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే దారిలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన భారీ వాహనాలు కూడా వెళ్తుంటాయి. ఇదే చౌరస్తాలో ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాలు సోమశిల ప్రధాన రహదారికి నిత్యం పర్యాటకుల వాహనాలు తిరుగుతుంటాయి. ఈ స్తంభం రోడ్డుకు అడ్డంగా ఉండడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు వంగ సుజాతా భర్త వంగ రవీంధర్ గౌడ్, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 10-155, ఇంద్రనగర్, అచ్చంపేట టౌన్, మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా అను వారు అచ్చంపేట్ శివారులో గల సర్వే నం.301/ఆ లో గల ప్లాట్ నెం. 10, వైశాల్యం 147.00చ.గజాలు గలది శ్రీ అడుపాల ప్రవీణ్ కుమార్ రెడ్డి తండ్రి అడుపాల లక్ష్మారెడ్డి గారి దగ్గర రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 282/2021, తేది 31-12-2021 ద్వారా కొనుగోలు చేసియున్నారు. అట్టి డాక్యుమెంటుకు సంబంధించిన రిజిస్టర్డ్ లింకు డాక్యుమెంటు నెం.1603/2008, తేది 06-06-2008 గలది తేది 10-10-2024 రోజున ఆర్.టి.సి. బస్సులో కల్వకుర్తి నుండి ప్రయాణించి, అచ్చంపేట బస్ స్టాండు వద్దకు వచ్చిన తర్వాత చూడగా సదరు డాక్యుమెంటు పోయినది. అట్టి ప్లాటుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అచ్చంపేట శాఖ నందు ఋణ మంజూరి కొరకు దరఖాస్తు చేసి యున్నారు. ఒకవేళ సదరు డాక్యుమెంట్ అసలు దస్తావేజు ఎవరైనా కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేది నుండి (7) రోజులలో ఈ బిగువ సంతకందారురాలిని సంప్రదించగలరు.

జి. రాజేందర్, అడ్వకేటు,
అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా.
సెల్: 9440231223

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టరేట్ ఎదుట టీచర్ల ధర్నా

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 5 : పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్‌సీ, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు, జీపీఎఫ్ బిల్లులు, సరెండర్ లీవ్స్, రిటైర్ అయిన వారికి చేయాల్సిన చెల్లింపులు వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గానికి పెండింగ్ ఉన్న ఆర్థికపరమైన అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మనమోని శేఖర్ మాట్లాడుతూ తాము లేవనెత్తిన సమస్యలు ఈనెల 22వ తేదీలోపు పరిష్కరించకుంటే 23న హైదరాబాద్‌లో ధర్మాగ్రహ దీక్ష చేపడుతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యుడు డాక్టర్ సురేఖ, శ్రీనివాసులు, పెంట్యానాయక్, జిల్లా బాధ్యులు వెంకటేశ్, నరేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, జగదీశ్, విజయ్ రెడ్డి, హరికృష్ణ, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రఘు, గోవింద్‌రెడ్డి, నారాయణరెడ్డి, సతీశ్‌కుమార్, సూర్యనారాయణ, రాజవర్ధన్‌రెడ్డి, మల్లేశ్, నిరంజన్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- ప్రయాణికులు సురక్షితం

తిమ్మాజిపేట, నవంబర్ 5 : మండల కేంద్రం సమీపంలోని మామిడిచెట్టుతండా వద్ద మంగళవారం లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల వివరాల ప్రకారం యాదరిగిగుట్ట నుంచి వనపర్తి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో బస్సు డ్రైవర్ అప్రమత్తమై బ్రేక్ వేసినప్పటికీ లారీ వెనుకభాగంలో బస్సు తగలడంతో బస్సు ముందు భాగం అద్దాలు పగిలిపోయాయి. ఆ సమయంలో బస్సులో 65మంది ప్రయాణికులు ఉన్నప్పటికీ ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. కొద్ది సేపు ట్రాఫిక్ స్తంభించిపోవడంతో పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేసి ప్రయాణికులను వేరే బస్సు ఎక్కించి పంపించారు.

వ్యక్తి మృతి

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 5 : మండలంలోని సాతాపూర్ గ్రామంలో గాలయ్య (42) సోమవారం ఇంటినుంచి బహిర్భూమికి వెళ్లిన అతను తిరిగి రాకపోవడంతో గ్రామంలో చుట్టుపక్కల వెతికారు. మంగళవారం మృతుడి ఇంటి సమీపంలోనే మృతదేహం కనిపించింది. దీంతో మృతుడి తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ తెలిపారు. అయితే మృతుడు ఫిట్స్ రావడంతోనే మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

మృతదేహం లభ్యం

అచ్చంపేట రూరల్, నవంబర్ 5 : పట్టణంలోని చింతలబస్తీ కాలనీలో మంగళవారం ఓ పాడుబడ్డ ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వయస్సు (30నుంచి 35)ఏండ్లు శరీరంపై ఎరువురంగు డ్రాయరు, నీలం, తెలుపుగీతల చొక్కా ధరించి ఉన్నాడన్నారు. ఆ చూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో 871265772 నంబర్‌కు సంప్రదించగలరని ఆయన కోరారు.

వ్యక్తి మృతి : కేసు నమోదు

నాగర్‌కర్నూల్, నవంబర్ 5 : నాగర్‌కర్నూల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన బాకి రాములు(42) అనే వ్యక్తి బస్టాండ్‌కు సమీపంలో మృతి చెందాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతన్ని జిల్లా దవాఖానలోని మార్చురీకి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గోవర్ధన్ వెల్లడించారు.

సోషల్ మీడియాను దుర్వినియోగం చేయరాదు : డీఎస్పీ

అచ్చంపేట రూరల్, నవంబర్ 5 : సోషల్ మీడియాను దుర్వినియోగం చేయరాదని డీఎస్పీ మంగళవారం ప్రకటనలో సూచించారు. ఎవరైన అభ్యంతరకరమైన పోస్టులు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఓ మతం పేరుతో కించపరుస్తూ పోస్టుపెట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన శివాజీ మటన్‌షాప్ నిర్వహిస్తు జీవనం సాగిస్తున్నాడన్నారు. మంగళవారం సాయంత్రం తన వాట్సాప్‌గ్రూప్‌లో ఓ మతాన్ని కించపర్చుతూ సోషల్‌మీడియాలో పోస్టుచేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుఅందగా ఎస్సై రమేశ్ కేసు నమోదు చేసుకొని విచారణ జరిపి నిందితుడిని కోర్టులో హాజరుపర్చారని పేర్కొన్నారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

అచ్చంపేట టౌన్, నవంబర్ 5 : కార్తీక మాసం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు భక్తుల సౌకర్యార్థం బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎం ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ యాత్రికుల సౌకర్యార్థం భక్తులకు శబరిమల, అరుణాచలం, పంచారామం తదితర ఆలయాలను దర్శించుకునేందుకు డిపోనుంచి బస్సులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అద్దె ప్రాతిపదికన నడిపే బస్సుల చార్జీలు తగ్గించామని, పెళ్లిళ్లకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు ఫోన్‌నెం. 9959226291, 7569759957, 7382824867, 9440263712 లకు సంప్రదించాలని ఆయన కోరారు.

దివ్యాంగుల వివరాలు నమోదుచేయాలి

అమ్రాబాద్, నవంబర్ 5 : సమగ్రసర్వే లో దివ్యాంగుల వివరాలను నమోదు చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమగ్రసర్వేలో 56 ప్రధాన, 19 అనుబంధాలు కలిపి మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయని అందులో 13వ కాలమ్‌లో దివ్యాంగులను గుర్తించి నమోదు చేయాలన్నారు.

నేటి నుంచి కుటుంబసర్వే

వంగూరు, నవంబర్ 5 : మండలంలోని వివిధ గ్రామాల్లో నేటినుంచి పది రోజుల పాటు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

భోజన వసతి కల్పించాలని వీసీకి వినతి

వైస్ చాన్స్‌లర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీజీ విద్యార్థులు

కొల్లాపూర్‌రూరల్, నవంబర్ 5 : పీజీ కళాశాల హాస్టల్‌లో విద్యార్థులకు భోజన వసతి సౌకర్యం కల్పించాలని వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం పీజీకళాశాల సందర్శనకు వచ్చిన పాలమూరు విశ్వవిద్యాలయ వైస్‌చాన్స్‌లర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బీఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు అందజేశారు. అనంతరం సంఘం నాయకుడు శేఖర్ మాట్లాడుతూ.. హాస్టల్‌లో సుదూర ప్రాంతాల నుంచి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులకు భోజనవసతి కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు భోజన వసతి కల్పించలేదని ఆయన అన్నారు. అలాగే ప్రహరీగోడ, లైబ్రేరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహేశ్, బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

లింగాల, నవంబర్ 5 : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల చెందిన విద్యార్థులు 65 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బాలస్వామి, పీఈ వెంకటేశ్వర్లు, పీఈటీ నారాయణ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రీడల్లో పాల్గొనగా భానుప్రసాద్ 400మీటర్ పరుగు పందెంలో బంగారు పతకం, గణేశ్ 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పథకం, సంతోష్ 1500మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, ఉదయ్‌కిరణ్ హైజంప్‌లో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తుమ్మెన్‌పేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

బల్మూరు, నవంబర్ 5 : రైతులను రాజులుగా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తుమ్మెన్‌పేటలో కొండనాగుల సింగిల్‌విండో అధ్వర్యంలో ధ్యాం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ నర్సయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఈవో రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, తిరుపతిరావు ఉన్నారు.

సిర్సవాడలో..

తాడూరు, నవంబర్ 5 : మండలంలోని సిర్సవాడలో మంగళవారం పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార శాఖ అధికారి రఘునాథ్‌రావు, పీఏసీసీఎస్ చైర్మన్ కాయితి రాంచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ మల్లెపల్లి వెంకట్‌రెడ్డి, రైతులు రమేశ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, మల్లయ్య, అల్లోజి, మల్లేశ్, పరశు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆకాశ దీపోత్సవం

నాగర్‌కర్నూల్‌లో ఆకాశ దీపోత్సవ వేడుక చేస్తున్న మహిళలు

నాగర్‌కర్నూల్, నవంబర్ 5 : నాగర్‌కర్నూల్ పట్టణంలోని రామాలయంలో కార్తీకమాస వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కార్తీకమాసంలో వచ్చిన నాగుల చవితి కావడంతో జంట నాగులకు పుట్టవద్ద పాలుపోసి పూజించారు. జంటనాగులను పూజిస్తే ఈరోజు విశేష పుణ్యఫలం దక్కుతుందని నమ్మకం. అదేవిధంగా సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీక ఆకాశ దీపోత్సవం నిర్వహించారు. మహిళా భక్తులు పాల్గొని దీపాలు వెలించారు. కార్యక్రమంలో మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

దీపారాధనకు ప్రత్యేక ఏర్పాట్లు

అచ్చంపేటటౌన్, నవంబర్ 5 : భక్తమార్కండేయ ఆలయంలో కార్తీకమాస దీపారాధన కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు పర్వతాలు మంగళవారం తెలిపారు. అదే ప్రతిరోజూ అర్చకులు చిదంబరశర్మ, రాఘవేంద్రశర్మ ఆకాశదీపం వెలిగిస్తామని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మాలధారణ

అచ్చంపేట (లింగాల), నవంబర్ 5 : మండల కేంద్రంలోని వీరమణికంఠ అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్ప స్వామి మాలధారణ స్వీకరించారు. కార్యక్రమంలో గురుస్వాములు రాంచంద్రయ్య, భగవాన్, శ్రీనివాసులు, రాజు, ఆంజనేయులు, పరశురాములు, ప్రకాశ్ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఉప్పునుంతల, నవంబర్ 5 : మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో మంగళవారం నాగుల చవితి సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పుట్టవద్ద పాలు పోసి పూజలు నిర్వహించారు.

అచ్చంపేటలో ఆకాశదీపం వెలిగిస్తున్న అర్చకులు

పరిమితికిమించి ప్రయాణికులను తరలించొద్దు

ఆటో పత్రాలను పరిశీలిస్తున్న ఎస్సై శంషుద్దీన్

చారకొండ, నవంబర్ 5 : ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దని, వాహనదారులు రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై శంషుద్దీన్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటోలో పరిమితిని మించి ప్రయాణికులను తరలించడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. నిబంధనలు పాటించని పలు వాహనదారులకు జరిమానాలు విధించారు. తనిఖీలో హెచ్‌సీ శ్రీశైలం, మల్లయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సిరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బీఆర్ఎస్ నేతకు మర్రి పరామర్శ

తిమ్మాజిపేట, నవంబర్ 5 : మండలం వెంకాయపల్లికి చెందిన బీఆర్ఎస్‌నేత నర్సిరెడ్డి ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకొని నర్సిరెడ్డిని పరామర్శించారు. ఆయనవెంట నాయకులు రవీంద్రనాథ్‌రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, అయ్యూబ్, స్వామి, జైపాల్‌రెడ్డి ఉన్నారు.

ఎంపీఆర్-500 సన్నరకంతో అధికలాభం

ఉప్పునుంతల, నవంబర్ 5 : ఎంపీఆర్-500, ఎంపీఆర్ 909 సన్నరకం వడ్లతో అధిక దిగుబడులను ఇవ్వడంతో రైతుకు అనేక ప్రయోజనాలు కలిగినట్లు మహింద్రా కంపెనీ ఏరియా సేల్స్‌మేనేజర్ శ్రీనివాస్‌రావు, రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పునుంతలలో రైతులు సాగుచేసిన ఈ రకం వరి పంటలను క్షేత్రస్థాయిలో రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తక్కువ సమయంలో కేవలం 120 రోజుల్లో పంట చేతికొస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, రైతులు అనంతారెడ్డి, చిన్నజంగిరెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పాల బిల్లులను వెంటనే చెల్లించాలి

ఉప్పునుంతల, నవంబర్ 5 : మండలంలోని వివిధ గ్రామాల్లో పాడి రైతులకు ఇవ్వాల్సిన 5బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. పాలజీవనం సాగిస్తున్న రైతులు ఎన్నోరోజుల నుంచి పాలబిల్లులు రాకపోతే పశువుల పోషణ, కూలీలకు జీతం ఖర్చులు చెల్లించడం తలకు మించిన భారంగా తయారైందన్నారు. పాలబిల్లులు చెల్లించకపోతే పాల రైతులతో ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బంది పెట్టొద్దు

కల్వకుర్తి, నవంబర్ 5 : ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలకు పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి సూచించారు. మంగళవారం కల్వకుర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ శ్యాం, డైరెక్టర్లు వెంకటయ్య, ఫరీద్ ఉన్నారు.

మత్తుపదార్థాలపై కళాజాత

అమ్రాబాద్, నవంబర్ 5 : మత్తుపదార్థాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి, ఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో బీకే లక్ష్మాపూర్, బీకే లక్ష్మాపూర్‌తండ